01ATP15F_01ATP15F.qxd 15-06-2024 PM 11:08 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 16 జూన్ 2024 పేజీలు : 04


# సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు సర్వం సిద్ధం



ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త**

జిల్లాలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు 2024ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఆదివారం నిర్వహించనున్న సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు-2024 నేపథ్యంలో శనవారం అనంతపురం కలెక్టరేట్‌లోని ట్రెజరీ కార్యాలయంలో వున్న ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను జూన్ 16వతేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 2,795 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో 7 వెన్యూ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతు ఒదన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, మొబైల్ టాయిలెట్స్, మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశం సెషన్ ప్రారంభానికి 30 ముందు ముగుస్తుందన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు-2024 కోసం అనంతపురం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ఆకస్మిక తనిఖీలతో అందర్నీ అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## - ప్రభుత్వాసుపత్రిలో ఎంపితో కలసి ఆకస్మిక పరిశీలనలు



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎంపిలు



రోగులతో మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యేలు

**అనంతపురం అర్బన్, జూన్ 15 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే అయ్యాక దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలపై ఫోకస్ చేశారు. ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆ యన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా అనంత పురం సర్వజన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ ్యక్షులు వెంకటశివుడు యాదవ్‌లతో కలసి ప్రభుత్వ ఆసుపత్రిలో పలు వార్డులను తనిఖీ చేశారు. గైనిక్ వార్డుకు వెళ్లి రోగులకు అందుతు న్న వైద్యం, అలాగే బంధువులను అడిగి వివరాలు తెలుసు కున్నారు. ఎవరికైనా డబ్బులు ఇస్తున్నారా..? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా.. వంటి అంశాల గురించి ఆరాతీశా రు. ఎమ్మెల్యే, ఎంపి రాకతో వైద్య సిబ్బంది మొత్తం అప్రమత్తం అయ్యారు. వైద్యులు సమయానికి వస్తున్నారా లేదా క్లీనింగ్ ఎలా ఉంది..? వంటి అంశాల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరి టెండెంట్‌తో ఆయన మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే ఆసు పత్రి పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే తనను సంప్రదించాలని, సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని దగ్గుపాటి అన్నా రు. ఈ తనిఖీలలో మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, గంగరామ్, తెలుగు దేశం పార్టీ నానయకులు సరిపూటి శ్రీకాంత్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, ఎన్‌బికె నారాయణ స్వామి, నారాయణ స్వామి యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరి ంటెండెంట్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సులు కిటకిట..

# నిబంధనలు కటకట

## - బడి బస్సు..సామర్థ్యం లేకుంటే కేసు - పట్టుబడితే స్వాధీనమేనంటున్న అధికారులు



బడిబస్సు ఎక్కుతున్న విద్యార్థులు





**తాడిపత్రి, జూన్15, ప్రభాతవార్త**

వేసవి సెలవులు ముగియడంతో ప్రభుత్వ, ప్రయివేటు బడులు పున:ప్రారంభమయ్యాయి. విద్యార్థులను తరలించే బస్సుల సామర్థ్య పరీక్షల గడువు ముగిసినప్పటికీ ఇంకా కొన్నింటి ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి కాలేదు. కొందరు యజమానులు తమ బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించడానికి అంతగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఏటా విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ముందే బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తిచేసుకొని సంబంధిత ధృవీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. బీమా, కాలుష్యం తదితర పత్రాలు తప్పనిసరిగా వాహనాల్లో ఉండాలి.

### నిర్వహణ తీరు ఇలా..!

బస్సులో బడికి వెళ్లిరావడానికి ఒక్కో విద్యార్థి నుంచి నెలకు రూ. వేయి నుంచి రూ 2 వేలు వరకు వసూలు చేస్తున్నారు. ఈ బస్సులు, వ్యానులు

విద్యార్థులను తరలించడంలో ఎంతవరకు భద్రంగా ఉన్నాయనేది కీలకం. ఇందుకు ఏటా పాఠశాలల ప్రారంభానికి ముందే రవాణా శాఖ సామర్థ్య పరీక్షలను నిర్వహిస్తుంది. వివిధ కోణాల్లో బస్సులు, వ్యాన్లను పరిశీలించి భద్రత అంశాలను బేరీజు వేసి సంతృప్తికరంగా ఉంటేనే రవాణాశాఖ అధికారులు ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తారు. తాడిపత్రి వాహనాల తనిఖీ అధికారి కార్యాలయ పరిధిలో 120 వరకు ఉండగా ఇప్పటి వరకు 114 బస్సుల సామర్థ్య పరీక్షలు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ధృవీకరణ పత్రాలు తీసుకోని బస్సులను స్వాధీనం చేసుకోవడంతో పాటు పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అంటున్నారు. డ్రైవర్‌తో పాటు అటెండర్ వివరాలను కార్మికశాఖ కార్యాలయంలో నివేదించి వారు ధృవీకరించిన పత్రం రవాణాశాఖ కార్యాలయంలో సమర్పించాలని, డ్రైవర్ వయసు 60 ఏళ్ల లోపు ఉండాలని, విద్యార్థులు తల బయటికి పెట్టి తొంగిచూడకుండా కిటికీలకు నాలుగు వరుసల పైపులైను అమర్చాలని అధికారులు పేరొ ్కంటున్నారు. డ్రైవరు బస్సును వేగంగా గాని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ గాని, మద్యం తాగి నడిపినా అతనిపై ఫిర్యాదు చేసేందుకు ఒక ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలి. బస్సులకు పసుపు రంగులు వేసి ఎంవీఐ అధికారులు జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని బస్సులో ప్రదర్శించాలని వారు తెలియజేస్తున్నారు.

### వ్యాన్లే ఎక్కువ..!

నియోజకవర్గ వ్యాప్తంగా పిల్లలను తరలించడంలో బస్సులతో పాటు మినీ వ్యాన్లు, ఆటోలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వీటిలో చాలా వరకు 15 ఏళ్ల సామర ్థ్యం దాటినా సరే రవాణాశాఖ కళ్లుగప్పి సంచరిస్తున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒక్కో వ్యానుల్లో, ఆటోలో పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తున్నారు. బస్సులపై దృష్టిసారిస్తున్న అధికారులు వీటిని అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం

**- రాజగోపాల్, ఎంవీఐ, తాడిపత్రి.**



పాఠశాలలకు సంబంధించిన ప్రతి బస్సు గడువు తీరిందంటే ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాల్సి ందే. సామర్థ్య పరీక్షలు చేయించుకోని బస్సుల యజ మానులకు నోటీసులు ఇస్తాం. తరచూ తనిఖీలు నిర్వహించి పట్టుబడితే కేసులు నమోదు చేసి జప్తు చేస్తాం.

# బక్రీద్ పండుగ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి





మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త**

బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా చేపట్టాల్సి న సన్నాహక ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్పి గౌతమిశాలి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు ఈద్గా మైదానాలను శుభ్రం చేయాలని, అక్కడ వసతిని కల్పించాలన్నారు. కబేళాల వద్ద గోవధ చేయరాదని తెలిపారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలు, మసీదులు, దర్గాల వద్ద పారిశుద్ధ్య సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, నిరంతర నీటి సౌకర్యం కల్పించాలన్నారు. మాంసపు వ్యర్థాలను రవాణా చేయడానికి, డంపింగ్ చేయడానికి మున్సిపల్ వాహనాలను అందించాలన్నారు. తహశీల్దార్లు, సంబంధిత శాఖలతో సక్రమంగా సమన్వయం చేసుకుంటూ ప్రార్థనా కేంద్రాల సమయంలో భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. మాంసం దుకాణాలను తనిఖీ చేయాలని మంసం దుకాణ యజమానులు ఆహార ధృవీకరణ/వాణిజ్య లైసెన్స్ జారీ చేయాలన్నారు. ఈద్గాలు, మసీదుల వద్ద నిరంతరం విద్యుత్, తాగునీటి సరఫరా అందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పి గౌతమిశాలి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక అని బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ రాణిసుస్మిత, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎస్‌డిసి ఆనంద్, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాషు, పబ్లిక్ హెల్త్ సతీష్‌రెడ్డి, పశుసంవర్థకశాఖ జెడి సుబ్రమణ్యం, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, తహశీల్దార్ శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ పునఃప్రారంభానికి చర్యలు



అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 15 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు నీరుగంటివీధి, శ్రీనివాసనగర్ జూనియర్ కళాశాల, బళ్లారి రోడ్డు చౌరస్తాలో గల అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుసరిస్తూ నిబంధనల మేరకు అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించేం దుకు చేపట్టాల్సి న చర్యలపై ఇంజనీర్లకు మార్గనిర్దేశం చేశారు. అన్నా క్యాంటీన్ల పూర్తిస్థాయిలో నిర్వహణకు అసవరమైన పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ సూర్యనారాయణ, డిఇ సుభాష్‌చంద్రబోస్, ఆమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఘనంగా సత్కరించిన టీడీపీ సీనియర్ నాయకులు



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సత్కరిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఉరవకొండ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నర్రా కేశన్న (మోపిడి కేశన్న), పెద్ద ముష్టూరు నెట్టం రామకృష్ణ, త్రివేణి ఫర్టిలైజర్స్ భీమన్న ఘనంగా సత్కరించారు. విజయవాడలోని నివాసంలో శనివారం మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వారు ఆయనకు శాలువాకప్పి విశిష్ట మాల, తనపాగాతో ఘనంగా సత ్కరించి జ్ఞాపికను అందజేసి ఆర్థిక, ప్రణాళిక, వాణి జ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొ ండ నియోజకవర్గ అభివృద్ధి పయ్యా వుల కేశవ్‌తోనే సాధ్యమన్నారు. ఆయన కీలకమైన ఆర్థిక మంత్రిత్వశాఖ బాధ్య తలు చేపట్టడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

# బక్రీద్ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలు చేపట్టండి

**అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశించారు.



జిల్లా ఎస్పీ గౌతమిశాలి

జిల్లా వావ్యప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ము మ్మరం చేయాలన్నారు. అంతేకాకుండా, అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఒకరి మనోభావాలు, మరొకరు గౌరవించేలా, పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వద్దని సూచిస్తూ ప్రజలకు తమస్థాయిలో అవగా హన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ ఒప్తి చేయాలన్నారు. బక్రీదు పం దుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో ఏవై నా అభ్యం తకరమైన పోస్ట్‌లు షేర్ చేస్తే చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్య లు తలెత్తకుండా సంబం ధిత అధికా రులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాల న్నారు.

**జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు :**

త్యాగానికి, సహ నానికి ప్రతీకగా నిలిచే బక్రీదు పండుగను శాంతి సామర స్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్దలతో జరుపు కోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమ ణులకు ఎస్పీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## డివైఈఓ ఆకస్మిక పర్యటన



పుస్తకాలను పరిశీలిస్తున్న డివైఈఓ

అగళి, జూన్ 15 ప్రభాతవార్త

పెనుకొండ డివైఈఓ రంగస్వామి పాఠశాలలు తెరుచుకున్నాయి కావున ఆకస్మికంగా మండలంలో పర్యటించారు. ఎమ్మార్సి తోపాటు ఉన్నత పాఠశాలలో పుస్తకాల పంపిణీని పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోట్ పుస్తకాలు యూనిఫారం, షూలు, సాక్సులు పంపిణీ అయ్యాయా లేదా అని పరిశీలించారు. అగళి మండలానికి టెక్స్ట్ బుక్ 22,235 వచ్చాయని, నోట్ బుక్స్ 18,564, బెల్టులు 2189 వచ్చినట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు డివైఈఓకి తెలిపారు. వీరి వెంట హెచ్‌ఎం వరదరాజులు, ఎమ్మార్సి సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ పిలుస్తోంది



అంగన్‌వాడీ పిలుస్తోంది ఐసిడిఎస్ సూపర్‌వైజర్, కార్యకర్తలు

అగళి, జూన్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాంబూది గ్రామంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీలు తెరుచుకున్నాయి కావున చిన్నారులను తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని దీని ఉద్దేశ్యం.

## ప్రజా సమస్యలపై స్పందించని అధికారులపై కఠిన చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్



జన స్పందన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

పావగడ, జూన్ 15 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై స్పందించకుండా వారిని తమ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం విడిచి వారి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో అటువంటి అధజకారులపై కఠిన చర్యలు చేపడుతామని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ అధికారులను హెచ్చరించారు. శనివారం స్థానిక ఎస్‌ఎస్‌కె బయలు రంగ మందిరంలో ఏర్పాటు చేసిన తాలూకా స్థాయి జన స్పందనా కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామ పంచాయితీ పిడిఓలు పంచాయితీ హెచ్ క్వార్టర్స్‌లో నే ఉండి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యలపై స్పందించిన అధికారులకు తెగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. జిల్లా ఇన్‌చార్జ్ సెక్రెటరీ తులసి మద్దినేని మాట్లాడుతూ.. బాధ్యతగా పని చేయని అధికారులపై కఠిన చర్యలు చేపడుతామని అవసరమైతే డిస్మిస్ చేస్తామని హశ్రీచ్చరించారు. జిల్లా కలెక్టర్ శుభ కళ్యాణ్ మాట్లాడుతూ.. తాలూకా స్థాయిలోని అధికారులు బాధ్యతగా పని చేయండి లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఇఓ ప్రభు మాట్లాడుతూ.. తాలూకాలో తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందివ్వాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. తాలూకా స్థాయి అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. అనంతరం ప్రజలతో ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మధుగిరి ఎసి గూటూరు శివప్ప, ఏఎస్పి మరియప్ప, తహశీల్దారు వరదరాజులు, జడ్పి ఎఇఇ సురేష్, ఈఓ జానకిరామ్, ఎంఇఇఇ అనిల్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే కాలవకు ఆత్మీయ సన్మానం



కాలవను సన్మానిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి క్రిష్టప్ప

డి.హీరేహాళ్, జూన్ 15 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాలవ శ్రీనివాసులు రాయదుర్గం విచ్చేసిన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ఆత్మీయ సంఘీబావ ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి పట్టణంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయ సమీపంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ కలయికతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, హనుమంతు, గుండా మ్రేస్తీ మారెన్న, అజయ్‌టైలర్ రఘు, పవన్, ఏర్రిస్వామి, మిత్రులు లక్ష్మీనారాయణ దేవాలయ కమిటి అధ్యక్షులు గెల్లి రామరాజు, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, శ్రీలక్ష్మినారాయణ హమాలి యూనియన్ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు బండి నాగరాజు, దేవేంద్ర, నరసింహులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి..

- నివాళులు అర్పించిన పలువురు నాయకులు



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

రొద్దం, జూన్ 15 ప్రభాతవార్త

రొద్దం మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అగ్గిరాముడు ఆటో డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పలువురు నాయకులు మాధవనాయుడు, రొద్దం నరసింహులు, ఎన్.వీరాంజినేయులు, వి.చంద్రశేఖర్, వజీర్ బాషా, బెల్దారి క ఇష్టప్ప, ఇ.దేవరాజ్, రుద్ర ప్రసాద్ ఇంటి వద్దకు వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని దేవున్ని ప్రార్థించి కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 15 ప్రభాతవార్త

లేపాక్షి మండలం కంచిసముద్రం సెక్టార్‌లోని తిలక్‌నగర్‌లో శనివారం అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, 0-6 సంవత్సరాల పిల్లల తల్లులను సమావేశపరిచి వారికి పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, అంగన్‌వాడి ద్వారా పిల్లల శారీరక, మానసిక, మేధాశక్తి అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడి ముద్దు - కాన్వెంట్ వద్దు, అంగన్‌వాడి విద్య - ఆటపాటల విద్య అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

## లేపాక్షి ఆలయంనహుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 15 ప్రభాతవార్త

లేపాక్షి దుర్గ పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అధ్యక్షతన ఇఒ నరసింహమూర్తి ఆధ్వర్యంలో శనివారం ఆలయం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 105 రోజులకు గాను హుండీ ఆదాయం 4,47,374 రూపాయలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామానందన్ తెలిపారు. చైర్మన్ ఎన్నిక సమయం నుండి హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతున్న సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## డీలర్‌పై అధికారులకు ఫిర్యాదు

అమరాపురం, జూన్ 15 ప్రభాతవార్త



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని నిద్రగట్ట పంచాయతీ పరిధిలోని నిద్రగట్ట గొల్లహట్టిలో డీలర్ 25 కార్డులకు సంబంధించి బియ్యం వేయకుండా సతాయిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ఐ గిరియప్పకు ఫిర్యాదు చేశారు. సంబంధిత డీలర్ 25 మంది నిరుపేదల కుటుంబాలకు బియ్యం వేయకుండా బఫర్ చూపించడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులకు విన్నవించారు. దీంతో రెవెన్యూ అధికారి మాట్లాడుతూ రెండు రోజుల్లో 25 మంది కార్డుదారులకు బియ్యం అందేలా చొరవ తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, నిద్రగట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్, గురుసిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నాగోనపల్లిలో టిడిపి విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీ దృశ్యం

అమరాపురం, జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం పట్ల మండలంలోని నాగోనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీశనీశ్వరస్వామి, అన్నపూర్ణదేవి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గొడనకుంట జయరామప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, వాల్మీకి సాధికారత మంజునాథ్, టిడిపి సీనియర్ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, గురుసిద్ధప్ప, ఉపాధ్యక్షులు ఏంజరప్ప, నాగరాజు, హనుమంతరాయ, స్టూడియో హనుమంతు, సిద్ధేశ్వర, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, వీరకేతప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు డిజె కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాజీ కన్వీనర్ గుండెపోటుతో మృతి



మృతి చెందిన ముకుందప్ప

అగళి, జూన్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన మాజీ కన్వీనర్ ముకుందప్ప (71)గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ప్రస్తుతం కోడలు సర్పంచుగా కొనసాగుతున్నారు. ముకుందప్ప భౌతిక కాయానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలోపాల్గొని నివాళులు అర్పించారు. జడ్పిటిసి ఉమేష్, నాయకులు మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు షౌకతలి, రవికుమార్, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి రాజన్న, తిప్పేస్వామి, కామరాజు, మల్లేష్, లింగరాజు మండలంలోని నాయకులు, కార్యకర్తలు నివాలులు అర్పించారు. ముకుందప్ప మృతి పార్టీకి తీరని లోటని భర్తీని పూడ్చ లేనిదన్నారు.

## కాలువన్నకు తెలుగుతమ్ముళ్లు ఘన స్వాగతం

- పసుపుమయంగా మారిన రాయదుర్గం - పట్టణంలో భారీ ఊరేగింపు



ప్రజలకు అభివాదం చేస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జూన్ 15 ప్రభాతవార్త

జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెపొంది మొట్టమొదటి సారిగా రాయదుర్గంలో అడుగుపుడుతున్న సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు ఎమ్మెల్యే కాలవన్నకు శనివారం ఘన స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం నడిబొట్టున ఉన్న గుండ్లపల్లి వద్ద కాలవ శ్రీనివాసులు చేరుకోగానే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం ఫలికారు. అక్కడి నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కాలవ శ్రీనివాసులు ప్రజలకు అభివాదం చేస్తూ ఊరేగింపుగా పలు గ్రామాల నుండి పట్టణానికి చేరుకున్నారు. పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద నుండి కాలవ శ్రీనివాసులుకు తెలుగుతమ్ముళ్లు పూలమాలలు, టపాసులు పేల్చుతూ కేకలు వేసుకుంటూ అక్కడి నుండి లక్ష్మిబజార్ మీదుగా వినాయకసర్కిల్, బళ్లారి రోడ్డు, సీతారామాంజినేయ కళ్యాణమంటపం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ఊరేగింపు కొనసాగింది. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక సర్కిల్‌లో తెలుగు తమ్ముళ్లు కాలవకు భారీ గజమాలతో తస్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణాధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, గిరిమల్లప్ప, లాలెప్ప, హనుమంతరెడ్డి, బలరామిరెడ్డి, నాయకులు టంకశాల హనుమంతు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపుడి మహబూబ్‌బాష, పొరాళ్ల పురుషోత్తం, కాలువ సన్నన, మురళి, పద్మజ, అంజి, మల్లాపురం సిద్దప్ప, మేస్త్రి సిద్దప్ప తదితర క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగే నీటిలో క్రిమిసంహారక మందు కలుషితం.. తప్పిన ప్రాణ నష్టం...

కణేకల్లు, జూన్ 15 ప్రభాతవార్త:



వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్పీ

కణేకల్లు మండలంలోని తుంబిగనూరులోని వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు. డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌లో క్రిమి సంహారక మందు కలిపినట్లు వైరల్ కావడాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఐపిఎస్ ఘటనపై లోతుగా విచారణ



గ్రామస్థులను విచారిస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు...

చేపట్టి నింధితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నిన్నరాత్రి ఈ ఘటనకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లుడైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు గమనించకుండా త్రాగునీరు సేవించిఉంటే ప్రాణ నష్టం మరియు ఆసుపత్రిపాటు అయ్యేవారు పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. చాగంటిలో క్రిమిసంహారక ముందు కలిపిన వైనం చూస్తుంటే ఎందుకిలా చేశారు, ఊరి ప్రజలపై ఇలా ప్రాణలపై చెలగాటమాడడం, ఎవరికి ఏం అవసరం ఉంది. రాజకీయ కోణంలో కూడా ఏమైనా దుండగులు ఈ పని చేసి ఉంటారేమోనని రాజకీయ కోణంలో కూడా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు, కణేకల్లు ఎస్సై శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణ పై చర్యలు



నాగలాపురంలో మురుగు నీటిలో అయిల్ బాల్స్ వదులుతున్న ఆరోగ్య సిబ్బంది

డి.హీరేహాళ్, జూన్ 15 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యాధికారులు జస్వంత్, లావణ్యల ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టారు. శనివారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారు. దోమలు వ్యాప్తి చెందకుండా మురికి గుంటల్లో వృధా అయిల్ చల్లడం, దోమలు నీటిగుంటల్లో గుడ్లు పెట్టకుండా అయిల్ బాల్స్ వేయడం, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ వేయడం, క్లోరినేషన్ చేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఆరోగ్యశాఖ ముందస్తు ప్రణాళికతో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధుల నివారణకు నడుం బిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ ఖాదీర్, పిహెచ్ఎన్ శోభ, ల్యాబ్ టెక్నిషియన్ శరత్, ఫార్మసిస్ట్ కిషోర్, స్టాఫ్ నర్స్ సావిత్రి, ఆశా కార్యకర్తలు మారెక్క, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఖరీఫ్ పంటలసాగుపై అవగాహన కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

బ్రహ్మసముద్రం జూన్ 15 ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని అర్‌బీకేలో అగ్రికల్చర్ అఫీసర్ సరిత అధ్యక్షతన శనివారం జిల్లా వ్యవసాయ అధికారులు మండలంలోని రేతులకు ఖరీఫ్ 2024 పంటలసాగుకు సంభందించిన మెలుకువలను సూచించారు. రైతులు పంటలు వేసేముందు లోతుదుక్కిచేసి వేలను సమాంతరంగా వుండేలా చూడాలని అన్నారు. ప్రతి రైతు తనభూమిలో ఫోషకాలను సూచించే భూసారపరిక్షలను చేయించి ఏపంటకు ఎంతమోతాదులో ఎరువులు వాడాలో తెలుసుకొని ఎరువులు అదికంగా వాడకుండా తగినమోతాదులో వాడి రైతులు నష్టాలను తగ్గించు కోవాలని సూచించారు. రైతులు పోలాలలో విత్తనాలువత్తేముందు విత్తనశుద్దిని చేపట్టాలని అన్నారు. కందులు, వేరుశనగ, అముదం, మెక్కజొన్న, వరి తదితర పంటలను వేసేముందు రసాయనిక ఎరువులు తగ్గించి పశువులెరువులు వాడాలని చూచించారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన చంద్రబాబు

- తొలి సంతకంతోనే డిఎస్సీ ప్రకటన

-కళ్యాణదుర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

-114 చెరువులకు సాగునీరు అందిస్తా

- కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డిఎస్సీ నిరుద్యోగులు, దివ్యాంగులు

కళ్యాణదుర్గం, జూన్ 15 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం మెగా డిఎస్సీ ప్రకటిస్తామని, అవ్వాతాతలకు పెన్షన్ రూ.4వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకాలతో పథకాలను ప్రకటించి ఇచ్చిన హామీలను నెరవేర్చారని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రజావేదిక కార్యాలయంలో నిరుద్యోగులు, వయోవృద్దులు, వికలాంగుల అధ్వర్యంలో ముఖ్యమంరతి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిఏటా జాబ్ క్యాలండర్ ప్రకటించి ఉద్యోగకల్పన కల్పిస్తామని ప్రకటించినా కల్పనగానే మిగిలిపోయిందని, చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే తొలి సంతకంతో డిఎస్సీ ప్రకటన చేసి, నిరుద్యోగుల్లో ఉద్యోగకల్పన కోసం ఇచ్చిన హామీని నెరవేర్చి ఎందరో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులునింపారని చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వయోవృద్దులు, వికలాంగులు మాట్లాడుతూ వయోభారంతో కుటుంభంలో నిరాదరణకు గురి అవుతున్న సందర్భంలో చంద్రబాబునాయుడు సామాజిక పెన్షన్‌ను రూ.4వేలకు పెంచి తమ అత్మగౌరవాన్ని పెంచారని, కుటుంభంలో కూడా అదరణ పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిప కూటమి విజయం సాధించడంతో రాష్ట్రం కూడా అభివృద్ధి బాటలో నడుస్తుందని అశాభావం వ్యక్తం చేసారు. నూతన మంత్రి వర్గంలో పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్‌లకు చోటు దక్కడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. తాను ఇచ్చిన హామీ మేరకు బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, జిల్లా మంత్రులోనూ చర్చించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 15 ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదిగా పని చేసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రాబు భరోసా ఇచ్చారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేంద్రాబును ప్రజా వేదిక దగ్గర జర్నలిస్టులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ విలేకరుల సమస్యల పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఇంటిపట్టాలు, పక్కా ఇళ్ల నిర్మాణం, నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేపట్టాలని, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని వినతిపత్రం అందించారు. వీటన్నింటిని కూలంకుషంగా విన్న ఎమ్మెల్యే తొలి ప్రాధాన్యంగా ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పనులు మొదలు పెడదామని మిగిలిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దాం అన్నారు. కార్యక్రమంలో ఏపియూడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, నియోజకవర్గ అధ్యక్ష, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## వయోభారంతో విశ్రాంత అధ్యాపకులు వాదిరాజారావు మృతి

-నేడు పూర్వ విద్యార్థుల సంతాప సభ

కళ్యాణదుర్గం, జూన్ 15 ప్రభాతవార్త



వాదిరాజరావు

ఫిజికల్ లెక్చరర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన విశ్రాంత అధ్యాపకులు వాదిరాజారావు ఇటీవల మరణించడం దురదృష్టకరమని, అయన అత్మకు శాంతి కలగాలని ఈనెల 16వ తేది అదివారం పట్టణంలోని పెన్షన్‌భవన్‌లో సంతాప సభ నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఇటీవల పూర్వ విద్యార్థుల అత్మీయ సమావేశంలో నడవలేని స్థితిలో ఉన్న అధ్యాపకుడు వాదిరాజారావును అయన శిష్యులు కుర్చీపైనే సమావేశ వేదికపైకి మోసుకుని వెళ్లి గురుభక్తిని చాటుకున్నారు. ఈ సమావేశంలో వందలాది మంది పూర్వవిద్యార్థులు వాదిరాజారావును పలకరించి గత స్మృతులను నెమరేసుకున్నారు. అ జ్ఞాపకాలను మరువకముందే గురువు వాదిరాజరావు మరణించడాన్ని పూర్వ విద్యార్థులు జీర్ణించుకోలేపోతున్నామని పలువురు పూర్వ విద్యార్థులు అవేదన వ్యక్తం చేసారు. ఈనెల 16వ తేదిన నిర్వహించే సంతాపసభకు పూర్వ విద్యార్థులు హాజరై నివాళులర్పించాలని విజ్ఞప్తి చేసారు.

## దోమలు పుట్టకుండా..కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి

-అవగాహన కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు వెంకటేష్‌నాయక్

ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త

ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకొని దోమలు పట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించడం ద్వారా మలేరియా జ్వరం బారిన పడకుండా ఉంటారని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శనివారం ప్రజలకు మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ మోదటి చలిగా అనిపించి తరువాత అధికంగా జ్వరంవచ్చి చమటలు పట్టి జ్వరం తగ్గకపోతే అది మలేరియా జ్వరంగా భావించి వైద్యులను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. మలేరియాను నిర్లక్ష్యం చేయడంవల్ల జ్వరం ప్రభావం మెదడుకు చేరి మరణించే అవకాశం ఉందని కనుక జాగ్రత్తలు వహించాలన్నారు. దోమ కుట్టకుండా దోమ తెరలు కట్టుకోవాలని, మస్కిటో కాయిల్స్, లిక్విడేటర్లు వినియోగించడం, సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవడం చేయాలన్నారు. ఈ సందర్భంగా కీటక జనిత వ్యాధుల నియంత్రణకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్లు స్వర్ణలత, శేఖర్, సీఓ భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

06ATP15_06ATP15.qxd 15-06-2024 PM 11:23 Page 1



## సువార్త సభలు జయప్రదం చేయండి



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 15 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గంలో జరిగే సువార్త సభలు జయప్రదం చేయాలని అందులో పాల్గొని దేవుని దీవెనలు పొందండి అని ప్రసంగీకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వారు కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రాబును కలిసి వివరించారు. అదే విధంగా మార్కెట్‌యార్డులో ఈ నెల 17, 18, 19 సోమ, మంగళ, బుధవారాలు ప్రతిరోజు సాయంత్రం మార్కెట్ యార్డు ప్రాంతంలో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగీకులుగా గుంటూరు దీవెనయ్య పాల్గొంటారన్నారు. విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన పోస్టర్స్, కరపత్రాలు సురేంద్రబాబు విడుదల చేశారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర ఉత్తమ సామాజికసేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి నిర్వహించారు. ఇందులో పాస్టర్ బసవరాజ్, రూబెన్, ప్రసాద్ రావు, జేమ్స్ నాయక్, విజయ్‌కుమార్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రోజ్లీ రాజేష్, స్వరూప్, రవికుమార్‌లు, జిల్లా వినియోగదారుల సంఘ గౌరవాధ్యక్షులు చల్లా రాజేష్‌చౌదరి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు తమ్మినేని పవన్, మాజీ మండల అధ్యక్షులు లోక్నానారాయణ, కొండపూర్ మాజీ సర్పంచు అనిల్ చౌదరి, జర్నలిస్టు లింగ ప్రసాద్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఇన్‌చార్జ్ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో కేక్ కటింగ్



దేవరాజుకు కేక్ కట్‌తినిపిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 15 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ తాలూకా ఇన్‌చార్జ్ ముప్పూరి దేవరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సురేంద్రబాబు సమక్షంలో ప్రజా వేదిక వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరు కాగా కేక్ కట్ చేసి మిఠాయిలు వారికి పంచారు. అనంతరం పూరి దేవరాజుకు బిజెపి, జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోతకు గురైన ఐ పార్సుపల్లి రోడ్డు

**కంబదూరు, జూన్ 15 ప్రభాతవార్త**



కోతకు గురైన ఐపార్సుపల్లి రోడ్డు

కంబదూరు మండలం ఐపార్సు పల్లి గ్రామానికి చెందిన రోడ్డు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కోతకు గురైంది. మండల కేంద్ర మైన కంబదూరుకు వెళ్లాలంటే గూళ్యం, కర్తనపర్తి, రాంపురం, నూతిమడుగు, వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మీడియాకు తెలియజేశారు. కావున సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మరమ్మత్తు చేపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పంచాయితీ కార్యదర్శిలతో సమావేశం



పంచాయితీ కార్యదర్శిలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ సుబ్బరాజు

**బెలుగుప్ప, జూన్ 15 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో మండలంలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శిలకు ఎ ఒపిడిఓ సుబ్బరాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ సుబ్బరాజు మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు, పింఛన్ పథకంపై కూడా వారికి తెలియజేశారు. అందులో భాగంగా సచివాలయాల్లో శుభ్రంగా ఉంచుకుని ప్రతి ఒక్కరూ రికార్డును మెయింటేన్ చేయాలని వారికి తెలియజేశారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పరిగణించాలని 15 రోజులకోసారి నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు రవికుమార్, వెంకటేషులు, జగదీష్, పాండు, ఉమా, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే కేసులు నమోదు

**బెలుగుప్ప, జూన్ 15 ప్రభాతవార్త**



బెలుగుప్ప మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. అందులో భాగంగా ఆస్తి తగాదాల వల్ల కానీ, ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని, వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఆంజినేయస్వామి ఆలయంలో తెదేపా నాయకులు ప్రత్యేక పూజలు

**రొద్దం, జూన్ 15 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రొద్దం పెద్ద ఆంజిఏయస్వామి ఆలయంలో ఈసి హరీష్ నాయకులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప ఎనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ అఖండ మెజార్టీతో గెలిచి చంద్రబాబునాయుడు మంత్రి పదవి ఇచ్చినందుకు సవితమ్మకు ఆయురారోగ్యాలతో ఎప్పుడు ఉండాలని కోరుకుంటూ ఆకుపూజ అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వందలాది మందికి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు చిన్నపయ్య, పవన్, వీరాంజినేయులు, నరసింహులు, మండల వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే పదవికి తుకారామ్ రాజీనామా

- బళ్లారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన తుకారామ్



ప్రభుత్వ కార్యదర్శికి రాజీనామా లేఖను అందజేస్తున్న తుకారామ్

**బళ్లారి, జూన్15, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విజేతగా గెలిచి పార్లమెంట్‌కు ఎన్నికైన నేపథ్యంలో బళ్లారి ఎంపీ ఇ.తుకారామ్ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తుకారామ్‌తో పాటు కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి, మాజీ సీఎం బసవరాజబొమ్మైలు కూడా తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేశారు. బళ్లారి నుంచి పోటీ చేసి భారీ ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన ఇ.తుకారామ్ సండూరు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎంపీగా గెలిచిన నేపథ్యంలో ఆయన తన రాజీనామా లేఖను విధానసభ స్పీకర్ అనుమతి మేరకు శుక్రవారంనాడు కార్యదర్శికి రాజీనామా లేఖను అందజేశారు. సండూరు నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన తుకారామ్ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి చెందిన ప్రముఖ నాయకుడు శ్రీరాములుపై భారీ గెలుపు సాధించారు. శ్రీరాములుపై 98,992 ఓట్ల ఆధిక్యతతో తుకారామ్ జయభేరీ మోగించారు. ఎన్నికల్లో తుకారామ్ 7,30,845 ఓట్లు పొందగా బీజేపీ అభ్యర్థి శ్రీరాములుకు 6,31,853 ఓట్లు వచ్చాయి. ఖాళీ ఏర్పడిన సండూరు శాసనసభ స్థానంలో ఆయన కుమార్తె శాపర్ణికను కాంగ్రెస్ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో నిలబెట్టాలనే ఆకాంక్షను పార్టీ వర్గాలకు ఎంపీ తుకారామ్ తెలిపినట్లు సమాచారం.

## 21న ముఖ్యమంత్రిచే జిల్లా ప్రగతి పరిశీలన సభ



అధికారుల సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**బళ్లారి, జూన్15, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈనెల 21వ తేదీన బళ్లారి జిల్లా ప్రగతి పరిశీలన జరపనున్నట్లు, ఇందుకోసం జిల్లాస్థాయి అధికారులు తమతమ శాఖలకు సంబంధించి అవసరమైన సమాచారంతో పాటు ప్రగతి రిపోర్టును సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా సూచించారు. జిల్లా పంచాయతీ సభా భవనంలో శనివారంనాడు ముందస్తు సభకు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈనెల 21వ తేదీన సీఎం సిద్ధరామయ్య బళ్లారి పర్యటన చేపడతారని, సీఎం కార్యాలయం నుంచి ఈ మేరకు సందేశం వచ్చిందని, జిల్లాస్థాయి అధికారులు, శాఖల యోజనల ప్రగతి వివరాలు, అభివృద్ధి పనుల స్థితిగతులు తదితర దాఖలాలను సిద్ధంగా పెట్టుకొని సభకు హాజరుకావాలని తెలిపారు.

జిల్లాలో గత సంవత్సరంలో నెలకొన్న కరవు నిర్వహణ చర్యలు, పంటల బీమా, కరవు పరిహారం వివరాలతో పాటు ప్రస్తుత సంవత్సరం వర్షపాతం వివరాలు, ఎరువుల సరఫరా, విత్తనాల స్టాకు వివరాలు,వివిధ యోజనల సమాచారం, సమగ్రమైన నివేదికను సిద్ధం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ తెలిపారు. జిల్లాలో పశువులకు పశుగ్రాసం లభ్యత, పశువుల ఆరోగ్య స్థితి, పాల ఉత్పాదన తదితర సమాచారం గురించి సీఎం విచారిస్తారని, దీనికి సంబంధించి సమగ్ర వివరాలు దగ్గర పెట్టుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులకు సూచించారు. అలాగే జిల్లా శైక్షణిక అభివృద్ధికి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, పాఠశాలల స్థితిగతులు నాణ్యతతో కూడిన విద్య అందజేస్తుండడంపై రూపురేఖల వివరాలు సిద్ధం చేసి ఉంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి తెలిపారు. అలాగే జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అక్కడి పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారం సరఫరా, స్వచ్ఛత తదితర మౌలిక సౌకర్యాల గురించి దృష్టి సారించాలని చెప్పారు. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ, ఎస్టీ సంక్షేమవర్గాలశాఖ, వెనకబడిన వర్గాల శాఖ అధికారులకు చెప్పారు.

అలాగే బళ్లారి నగరంలో తాగునీటి సరఫరా, స్వచ్ఛతకు సంబంధించి తీసుకుంటున్న జాగ్రత్తలు, రోడ్ల అభివృద్ధికి సంబంధించి వివరాలు సేకరించి పెట్టుకోవాలని మహానగరపాలికె కమిషనర్‌కు డి.సి. మార్గదర్శకం చేశారు. జనతా దర్శన్ కార్యక్రమంలో జిల్లా, తాలూకా స్థాయిలో వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల్లో పెండింగ్‌లో ఉన్నవి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా చెప్పారు. సభలో ఇంకా అనేక విషయాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంలో ఏడీసీ మహ్మద్‌జుబేరా, జిల్లాస్థాయి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడిసన్ పాఠశాల పేరుపై జ్యోతి పాఠశాల అక్రమ అడ్మిషన్లను ఆపండి



విలేఖరులతో మాట్లాడుతున్న ది ఎడిసన్ పాఠశాల ఛైర్మెన్ కోదండరామ్

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ది ఎడిసన్ పాఠశాల పేరుపై జ్యోతి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న అక్రమ అడ్మిషన్లను మండల విద్యాశాఖ అధికారులు ఆపాలని ది ఎడిసన్ పాఠశాల ఛైర్మెన్ కోదండరామ్ కోరారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ది ఎడిసన్ పాఠశాలను తాడిపత్రికి చెందిన కిరణ్‌కుమార్‌కు

2021లో లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే పాఠశాల లీజు సమయం 2025 ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఉన్నా మా పాఠశాల లీజును రద్దు చేసుకోకుండా మాకు తెలియకుండా కిరణ్‌కుమార్ జ్యోతి పాఠశాలను లీజుకు తీసుకొని ది ఎడిసన్ పాఠశాలలో చదువుతున్న 500 మంది విద్యార్థులను, సిబ్బందిని తమ పాఠశాలలోకి అక్రమంగా తీసుకొని వెళ్లారని ఆరోపించారు. అంతే కాకుండా ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుండి మేము ఎడిసన్ పాఠశాల నుండి వచ్చామని తప్పుడు ప్రచారం చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారన్నారు. తమ పాఠశాల నుండి తీసుకెళ్లిన 500 మంది విద్యార్థులను తిరిగి పంపకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా విద్యాశాఖ అధికారులు స్పందించాలన్నారు. ప్రస్తుతం ఒకే ప్రాంగణంలో రెండు పాఠశాలలను నిర్వహిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజమని కోదండరామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## దాడి ఘటనలో పలువురు అరెస్ట్



పట్టుబడిన నిందితులను చూపుతున్న డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి

**గుంతకల్లు, జూన్ 14 ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలో సాయికృష్ణ నర్సింగ్‌హోం వద్ద శుక్రవారం మధ్యాహ్నం కర్నూల్ జిల్లా దౌల్తాపురం గ్రామానికి చెందిన మేకల శేఖన్న అనే వ్యక్తిపై కర్రలతో దాడి చేసిన ఘటనలో పలువురిని అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. దాడి ఘటనలో పాల్గొన్న 5 మందిని సిఐ గణేష్ సిబ్బందితో కలిసి శనివారం టివి స్టేషన్ వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బాధితుడు మేకల శేఖన్న ప్రధాన నిందితుడైన గుత్తి మండల తొండపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల ఓంప్రకాష్ ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారన్నారు. ప్లాట్ల వ్యాపారంలో కమీషనర్ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందన్నారు. దీంతో మరో నలుగురు నిందితులైన గుత్తి మండలం రజాపుపురం, కొత్తపేట గ్రామాలకు చెందిన కావలి వెంకటేష్, శ్రీరామాంజనేయులు, గుంతకల్లు మండలం పొంగనపల్లి, పాత్తకొత్తచెరువు గ్రామాలకు చెందిన గూళ్యం గోవర్ధన్, బుర్ర సురేందర్ అనే వ్యక్తులను ప్రధాన నిందితుడు ఓంప్రకాష్ వెంటబెట్టుకుని శేఖన్నపై కర్రలతో దాడి చేసి పారిపోయారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు.

## దేవాలయం ముందు కల్వర్టు ఏర్పాటు చేయాలి



మున్సిపల్ అధికారి వెంకటరమణకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**గుంతకల్లు, జూన్ 15 ప్రభాతవార్త**

స్థానిక పాత గుంతకల్లు ఊరువాకిలి వద్ద వున్న శ్రీసుంకులమ్మదేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ముఖద్వారం ముందు కల్వర్టు ఏర్పాటు చేయాలని శనివారం బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్ మాట్లాడుతూ దేవాలయం ముందు నిర్మించిన ముఖద్వారం పూర్యయిందని దేవాలయానికి వెళ్లే భక్తులకు డ్రైనేజి కాలువ అడ్డుగా మారిందన్నారు. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి ముఖద్వారం ముందు కల్వర్టుతో పాటు దేవాలయం గేటు వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి జె.సి వెంకటేశ్వర్లు, నాయకులు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో "గేట్స్"కు 167వ స్థానం

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**



గేట్స్ ఎండి రఘునాథరెడ్డి

నేషనల్ ప్రోగ్రాం ఇన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్ యూనివర్సిటీ విభాగంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు 167వ స్థానం దక్కిందని కళాశాల ఎండి రఘునాథరెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సంయుక్తంగా సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ సబ్జెక్టుల స్థాయిలో యూనివర్సిటీలకు ఇ-లర్నింగ్ ద్వారా యూనివర్సిటీల అధ్యాపకుల సామర్థ్యం, విద్యార్థుల ప్రతిభపై ఇ-లర్నింగ్ ద్వారా పరిశీలిస్తారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ అంశంలో కళాశాలకు ఈ గౌరవం దక్కిందన్నారు. దేశంలోనే టాప్‌గా వున్న 200 కళాశాలల్లో తమ కళాశాల స్థానం పొందడం పట్ల కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణిలు హర్షం వ్యక్తం చేశారు. తద్వారా తమ కళాశాల యాజమాన్యంకు, బోధన సిబ్బందికి మరింత బాధ్యత పెరిగిందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ వర్ధంతి వేడుకలు




శ్రీశ్రీకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 15 ప్రభాతవార్త**

ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత శ్రీరంగం శ్రీనివాసరావు 41వ వర్ధంతి వేడుకలను శనివారం రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన రచనల్లో మహాప్రస్థానం ఎంతో పేరు తెచ్చిపెట్టిందని వక్తలు పేర్కొన్నారు. ఆయనకు పలు అవార్డులు దక్కాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, స్వర్ణాంభ, కుళ్లాయిబాబు, ఫకృద్దీన్, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి ఆపన్న హస్తంలా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 15 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన పశువుల వన్నూరుస్వామికి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. ఆసుపత్రిల చుట్టూ తిరిగి ఉన్న ఆస్తి మొత్తం అమ్ముకుని అనాథగా మిగిలి ఆర్థికంగా పూట గడవ లేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు వారు స్పందిస్తూ రోగికి 15వేలు ఆర్థిక సాయం అందించారు. మూడు నెలల సరిపడు కిరాణా షాపు సరుకులు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కూడా మా సహాయ సహకారాలు ఉంటాయని వారు భరోసా ఇచ్చారు. గ్రామ టిడిపి కమిటీ ఆర్థిక సహాయం బోరంపల్లి టిడిపి గ్రామ కమిటీ వెంకటేషులు, మారెప్ప, రంగారెడ్డి, మల్లికార్జున, రామాంజినేయులు, మల్లయ్య తదితరులు 25 వేలు ఆర్థిక సాయం చేశారు.

## భక్తులతో కిటికిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

-లక్ష్మీనరసింహస్వామికు ఆకు పూజలు, దాసంగాలు



స్వామివారి దర్శనానికి బాలురుతీరిన భక్తులు

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం జేష్ఠ శుద్ధ నవమి శనివారం భక్తులతో కిటకిటలాడింది. గతనెల 28న శ్రీవారి బ్రహ్మరథోత్సవం తరువాత 3వ శనివారం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి తమ ఇంటి ఇలవేల్పయిన లక్ష్మీనరసింహస్వామిను దర్శించుకొని స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించి, తలనీలాలు సమర్పించారు. పలువురు స్వామివారికి దాసంగం పెట్టి అన్నదానాలు నిర్వహించారు. ప్రధానాలయం, ధ్వజస్తంభాల ముందు భాగంలో దీపాలు వెలగించి భక్తిప్రవత్తులను చాటుకున్నారు. నెలపూజకు భక్తులు వేల సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివస్తారని తెలియవచ్చింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్‌పై సమీక్ష

-పలు అంశాలను సూచించిన ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం జూలై నెల నుండి పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల స్కీమ్‌పై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు సచివాలయాల వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు మండలంలో పింఛన్ల సంఖ్య వారికి కొత్త ప్రభుత్వం 4వేల రూపాయలకు పెంచి ఇవ్వనున్న మొత్తం తదితర అంశాలపై ఆరా తీసి వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సచివాలయాల వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సాయిరాం నాయక్, జనార్ధన్, మల్లికార్జున, సాయికృష్ణ, తిప్పేస్వామి, దుర్గాప్రసాద్, శిల్ప, పద్మప్రియ, సునీత, రూఖ, అనిల్‌కుమార్, హరికృష్ణ, పవనకుమారి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దోమల నివారణ చర్యలు





మురికి కుంటలో ద్రావణాన్ని వేస్తున్న దృశ్యం

కేజీబీవీలో దోమల నివారణ చర్యలు చేపడుతున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ, మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, ఆరోగ్య సిబ్బంది పట్టణంలోని కేజీబీవీ, సంక్షేమ వసతిగృహాలను సందర్శించి శనివారం దోమల నివారణకు ద్రావణాన్ని పిచికారి చేయించారు. అంతే కాకుండా మురుగునీటి కాలువలను శుభ్రం చేయించి, నీటి నిల్వ ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. దోమల వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా డ్రైనేజీలు, కుంటల్లో మత్స్యశాఖ ద్వారా తీసుకొచ్చిన గంబూషియా చేపలను వదిలారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి మాట్లాడుతూ మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో సాయంత్రం వేళల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి ధనలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త నిమ్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**



శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం జేష్ఠ శుద్ధ నవమి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలపై చర్యలు తీసుకోండి

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూళు చేస్తున్న ఉరవకొండ పట్టణంలోని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంపై తక్షణం చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్.యం.హరూన్ రషీద్ కోరారు. శనివారం ఆయన ఈ మేరకు మండల విద్యాధికారి-2 పి.రమాదేవికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.యం.హరూన్ రషీద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించినటువంటి ఫీజుల పట్టికను ప్రతి పాఠశాలలోనూ ప్రజలకు కనబడే విధంగా నోటీసు బోర్డుల్లో అతికించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా కొన్ని పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారమ్‌లు అంటూ పేద ప్రజలకు మాయమాటలుచెప్పి నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. ఈ విషయాలపై ఎన్నిసార్లు మండల విద్యాశాఖ అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బస్ పాసులను తీసుకెళ్లండి

**ఉరవకొండ, జూన్ 15 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు బస్సు పాసుల జారీ జరుగుతోందని ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు 11 సంవత్సరముల వరకు ఉచిత, విద్యార్థినులకు 10త తరగతి వరకు (25 కిలోమీటర్లు) ఉచిత బస్సు పాసులు, కన్‌సెక్షనల్ బస్సు పాసులు కూడా ఇవ్వడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

04ATP15_04ATP15.qxd 15-06-2024 PM 11:07 Page 1



# కష్టజీవుల కవి శ్రీశ్రీ

అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త బ్యూరో

మానవుడే నా సందేశం మనుష్యుడే నా సంగీతం అని ఎలుగెత్తి చాటిన మహాకవి ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఖండించి, ఊగించి, దీవించి, శాసించి, ముందుకు నడిపిన అభ్యుదయ మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు.. శ్రీశ్రీ సాహిత్యం నిండా కష్ట జీవుల ఆకలి కేకలు, తెలుగు సాహిత్యపు సువాసనలకు నోచుకోని ఎందరో అభాగ్యుల జీవితాలు శ్రీశ్రీ సాహిత్యంలో పతాక శీర్షిక నిలుస్తాయి. కష్టజీవుల చైతన్యం కోసం కలం పట్టిన అక్షర యోధుడు శ్రీశ్రీ అని పలువురు వక్తలు కొనియాడారు. మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్.నాగలింగయ్య మాట్లాడుతూ.. శ్రమజీవుల జీవితాల్ని పూర్తిగా ప్రేమించిన హృదయం ఉన్న కవి శ్రీశ్రీ.. గొంతులేని కష్టజీవులను తన వాళ్లుగా చేసుకుని వారికి ఎలాంటి అపాయం రాకుండా రక్షిస్తాను అన్న శ్రీశ్రీ శ్రామిక దృక్పథానికి నిదర్శనం అని కొనియాడారు. అనంత సాహితీ ప్రస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి మాట్లాడుతూ.. శ్రీశ్రీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశా డు. శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర మాట్లాడుతూ.. మహా ప్రస్థానం, మరో ప్రస్థానం, ఖడ్గ సృష్టి, అనంతం, చరమ రాత్రి కథలు, వంటి కావ్యాల ద్వారా తెలుగు సాహి త్యంలో తన కంటూ ఒక యుగాన్ని సృష్టించుకున్న యుగకర్త శ్రీశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య పీఠం ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూజారి ఈరన్న, డాక్టర్ నానీల నాగేంద్ర గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి, విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, శ్రీనివాసులు, శ్రీశ్రీ అభిమా నులు సాయి, వెంకటరమణ నాయుడు, వాల్మీకి పోతులయ్య, తదితరులు పాల్గొని శ్రీశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# ముఖ్యమంత్రి మొదటి సంతకాల సందర్భంగా సంబరాలు

అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో 2024 మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను అమలు చేసి తెలుగుదేశం, జనసేన, బిజేపి కూటమి ప్రభుత్వం మొదటి రోజు ఐదు పథకాలపై సంతకాలు చేసిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. అవ్వాతాతలు, డిఎస్సీ, అభ్యర్థులు ల్యాండ్ టైట్లింగ్ బాధితులు హాజరయ్యారు. వారి మధ్య సంబరాలు చేసుకొని మిఠాయిలు పంచు‘న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, అనంతపురం పార్ల‌మెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ, మాజీ పార్టీ అధ్యక్షులు సరిపూటి సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెఎల్ మురళీ రాదేన్న, బుగ్గయ్యచౌదరి, రాయల్ మురళీ, కృష్ణకుమార్, మోహన్‌కుమార్, స్వరూప, విశా లాక్షి, శ్రీధర్‌రాయల్, రామ్మో హన్, బాంబే డయింగ్ నాగన్న, సాకే లక్ష్మీనర సింహా, జయరాం నాయక్ సద్దల చెన్నప్ప తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి రాయల్ మురళీ, మిఠాయి తినిపించి సంబరాలు చేసుకున్నారు.



సంబరాలు చేసుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన టిడిపి నాయకులు

యల్లనూరు, జూన్ 15 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని శనివారం యల్లనూరు మండల టిడిపి నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, బిసి సెల్ కార్యదర్శి దొడ్లో హనుమంత్, సర్పంచు కుళ్లాయప్ప నాయుడు, బూత్ కన్వీనర్ వేణుగోపాల్‌నాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సదా శివరెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల నాయకులు

# ఎంపి, ఎమ్మెల్యేను కలిసిన పుట్లూరు మండల టిడిపి నాయకులు

పుట్లూరు, జూన్ 15 ప్రభాతవార్త

అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని శనివారం పుట్లూరు మండల టిడిపి నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మండల తేదేపా నాయకులు వేర్వేరుగా ఎంపి, ఎమ్మెల్యేలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపి అంబికా లక్ష్మీనారాయణను కలసిన టిడిపి నాయకులు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన టిడిపి నాయకులు

# క్రీడలను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తాం

## - సౌత్ జోన్ అండర్-14 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్

అనంతపురం అర్బన్, జూన్ 15 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో క్రీడాకారులను అలాగే క్రీడలు ప్రోత్స హించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పిటిసి మైదానంలో సౌత్ జోన్ అండర్ 14 బాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను అనంతపురం ఎంపి అబికా లక్ష్మినారాయణతో కలిసి ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. తనకు కూడా క్రికెట్ అంటే చాలా ఇష్టమని, గతంలో క్రికెట్ బాగా ఆడే వాడినని గుర్తు చేసుకున్నారు. గతంలో ఎన్నికల ప్రచారంకి వచ్చినప్పుడు పిటిసిలో చాలా సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించే దిశగా ఎంపి సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడలకు అలాగే మైదానాల అభివృద్ధికి ఎలాంటి అవసరమైన తనను సంప్రదించాలని ప్రభుత్వ సహకారంతో కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

# టిడిపి కార్యాలయంలో సంబరాలు

## - భారీగా హాజరైన టిడిపి నేతలు, ఎంపి, ఎమ్మెల్యేలు





స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకుంటున్న టిడిపి ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

**అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త బ్యూరో**

ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం 5 హామీల ఫైళ్లపై సంతకాలు చేసిన సందర్భంగా శనివారం అనంతపురం నగరం, రాంనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు అనంతపురం నగరం, రాంనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ.. తొలి ఐదు సంతకా లతో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబా బు నాయుడు అని ఈ హామీల సంతకంతో చంద్రబాబు సుపరిపాలన మళ్లీ రాష్ట్రంలో మొదలైందని పేర్కొన్నారు. మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకోవడంతో నిరుద్యోగుల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే ప్రజల ఆస్తులకు భద్రత కల్పించే ఒదుకు ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రద్దుపై రెండో సంతకం చేయడంతో రైతులు, ప్రజల కళ్లల్లో ఆనంద బాష్పాలు వెల్లువెత్తాయని, సామాజక భద్రతా పెన్షన్ 4వేలకు పె ంచుతూ మూడో సంతకం చేయడంతో అవ్వాతాతలు మా పెద్ద కొడుకుగా చంద్రబాబునాయుడుని నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై 4వ సంతకం చేయడంతో అర్ధాకలితో అలమటిస్తున్న నిరుపేదలు మా కడుపులు నింపుతున్న నువ్వు చల్లగా ఉండాలని చంద్ర బాబును దీవిస్తున్నారని, నైపుణ్య గణనపై 5వ సంతకం చేసి నిరుద్యోగ యు వత భవిష్యత్తుకు భరోసా ఇచ్చా రన్నారు. అదే విధంగా రైతులు, విద్యా ర్థులు, ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయు డు తప్పకుండా నెరవేరు స్తారన్నా రు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపి అబికా లక్ష్మీనారా యణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్యచౌదరి, జెఎల్ మురళీ, రాయల్ మురళీ, అనంతపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు స్వరూప, ఏడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు సరిపూటి సూర్యనారాయణ, రాష్ట్ర గాండ్ల సాధికార సమితి అధ్యక్షులు గాండ్ల విశాలాక్షి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, సీనియర్ నాయకులు నాగన్న, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు

## - డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు



మాట్లాడుతున్న డిఎస్‌పి జనార్ధన్ నాయుడు

తాడిపత్రిఅర్బన్, జూన్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం, పరిసర మండలాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినా కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు హెచ్చరించా రు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లా డుతూ క్షణికావేశంలో ఎవరైతే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే భవిష్యత్తులో వారిపై జీవితాంతం కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామని, పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. అనుమా నం వున్న వ్యక్తులపై వెంటనే చర్యలు చేపడుతు న్నామని డిఎస్‌పి పేర్కొన్నారు.

# రైతులందరు సాగుకు సిద్ధంకావాలి

## ఏడిప రవి,ఏఓ శశికళ

అనంతపురం రూరల్, జూన్15 ప్రభాతవార్త:

అనంత డివిజన్ పరిధిలోని రైతు సోదరులందరు సాగుకు సిద్ధం కావాలని అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాల కులు రవి.ఏఓ శశికళ పిలుపునిచ్చారు. శనివారం అనంత రూరల్ మండలం ఆకుతోట పల్లిలో రైతులు ఆదినారాయణ వేరుశెనగ, సంగప్ప కంది విత్తనాలు విత్తుతుండంతో వాటీని వారు పరిశీలించి విత్తన శుద్ధి గురించి రైతులకు వారు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఏడిప రవి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ఖచ్చితమైన సమయంలో సమృద్ధింగా కురవడం జరిగాయాని కావున రైతులు అందరు సాగుకు సిద్ధం అయి తమకు ఉన్న విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి రైతులు వేసిన పంటలు మంచిగా పండాలని ఆ దేవుని ఆకాంక్షించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళీకృష్ణ,ఉద్యాన సహయకులు పావని,రైతులు పాల్గొన్నారు.



వేరుశెనగ విత్తును పరిశీలిస్తున్న అధికారులు.

# మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుని కలిసి శుభాకాంక్షలు త ఎలియజేసిన జనసేన తోట ఓబులేసు

శింగనమల, జూన్ 15 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శనివారం మడకశిర ఎమ్మె ల్యే ఎంఎస్. రాజుని జనసేన పార్టీ శింగన మల మండల అధ్యక్షులు తోట ఓబు లేసు, నాయకులు మద్దిలేటి రెడ్డి, తోటరామ మోహ న్, మురళీ, నారాయణ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



మడకశిర ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తోట ఓబులేసు

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆంధ్రప్రదేశ్ సచి వాలయంలో బాధ్యతలు స్వీకరి ంచిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీల ఫైళ్లపై సంతకాలు చేసిన సంద ర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని రామ్ నగర్ టిడిపి పార్టీ కార్యాల యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనంత పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ, టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్ర బాబు నాయుడు అమలు చేసినందుకు జిల్లా పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇటీవల మృతి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

## - జిల్లా ఎస్పీ చేతులు మీదుగా కార్పస్ ఫండ్, విడోఫండ్ కింద రూ.1.50 లక్షల చెక్కుల అందజేత



చెక్కును అందజేస్తునన దృశ్యం

అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి

ఈ ఏడాది ఫిబ్రవరిలో మృతి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ (ఏఆర్ పిసి 729) కుటుంబానికి కార్పస్ ఫండ్, విడో ఫండ్‌ల కింద మొత్తం రూ .1.50 లక్షల విలువ చేసే చెక్కు లను జిల్లా ఎస్పీ గౌతమిశాలి మృతుడి భార్య రాధకు శనివా రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం సూపరి ంటెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నారాలోకేష్‌ను అభినందించిన నల్లారి రాజేశ్వరి

అనంతపురం, జూన్ 15 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే నారా లోకేష్ ను ప్రముఖ విద్యా వేత్త, కాలమిస్ట్, సామాజిక కార్యకర్త, ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నల్లారి రాజేశ్వరి ప్రత్యే కంగా అభినందించారు. మంగళగిరి శాసన సభ్యునిగా 91 వేలకుపైగా మెజార్టీ రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో లోకేష్‌ను కలిసిన ఆమె ఘనంగా సత్కరించారు. దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వ రి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా ఇవ్వడంతో లోకేష్ ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరి పాల్గొన్నారు.



నారా లోకేష్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న నల్లాని రాజేశ్వరి

# జిల్లా ఎస్పీ గౌతమిశాలి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



జిల్లాఎస్పీ గౌతమి శాలికి పూల బొకేను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 15 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రా వణిశ్రీ శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌతమిశాలిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. శు భాకాంక్షలు తెలియజేశారు.

# విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

## - పామిడిలో అంగన్‌వాడి బడిబాట ర్యాలీ

పామిడి, జూన్ 15 ప్రభాతవార్త

శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందు కెళ్తున్న సమాజంలో విద్యలో రానిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అంగన్‌వాడి కార్యకర్తలు జయంతి, యశోద, షేకున్‌భీ పేర్కొన్నారు. పట్టణంలో అంగన్‌వా డి కేంద్రాల చిన్నారులు, వారి తల్లులు, గర్బవతులు, బాలింతలతో కలిసి శనివారం అం గన్‌వాడి బడిబాట ర్యాలీని చేపట్టారు. అంగన్‌వాడి బడి పిలుస్తోంది.. అక్షరాలను నేర్చుకుం దాం.. భవిష యత్తుకై ముందుకు సాగుదాం అంటూ నినదిం చారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని అందువల్ల చిన్నారులకు విలువలతో కూడిన అక్షరాలను నేర్పిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతామని అంగన్‌వాడి కార్య కర్తలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీల హెల్పర్లు కీర్తి, మా బున్నీ, ధుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

# అండగా ఉంటాం.. ఆదుకుంటాం

## - మృతుని కుటుంబానికి టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ రూ.5 వేల ఆర్ధిక సహాయం

పామిడి, జూన్ 15 ప్రభాతవార్త

మండల పరిదిలోని పొగురూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త లక్ష్మి నారాయణ ఆనా రోగ్యంతో మృతి చెందారు. గుం తకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు శనివారం గ్రామానికి చేరుకున్న టిటిపి నేత ఆర్.ఆర్. రమేష్ లక్ష్మి నారాయణ మృత దేహానికి పూలమాలతో నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. టిడిపి కార్యకర్త లక్ష్మినారాయణ అనారోగ్యం మృతి చెందటం బాధాకరం అంటూ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆందోళన చెంద˘వద్దని దైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.



మృతుని కుంటుంబ సభ్యులతో మాట్లాడుతున్న టిడిపి నేత ఆర్.ఆర్. రమేష్

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే దళితులకు మంచి జరుగుతుంది



కేక్ కట్ చేస్తున్న దళిత సంఘాల నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే దళితులకు మంచి జరుగుతుందని దళిత సంఘం నాయకులు అభిప్రాయ పడ్డారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బంగి నాగ ఆధ్వర్యంలో దళిత సం ఘం నాయకులు తెలుగు యువత నాయకులు, ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులకు ఎన్నో సీట్లు ఇచ్చి గెలిపించిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. గత వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో ఎంతో మంది దళిత బి డ్డలు ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగు జాతి ముద్దుబిడ్డి వంగలపూడి అనితకి హోం మినిస్టర్ ఇచ్చి సత్కరించిన మహానాయకుడు చంద్రబాబు అన్నారు. దళితులకు కేవలం పదవి మాత్రమే కాదు చంద్రబాబు లాగా పవర్ కూడా ఇవ్వాలని వారు జగన్‌కు సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.